

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 09
సంచిక : 07

**నేపథ్యం:**

**పరోపకారార్థ మిదం శరీరం**

మాఘ పౌర్ణమి
ఫిబ్రవరి 1, 2026

పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం

## తృప్తి శాంతిని పొందటానికి చేయవలసిన మార్గాలు

ఈ ప్రవచనంలో సుబ్బరామయ్య సార్ తృప్తి, శాంతి జీవితంలో పొందేందుకు చేయవలసిన పనులు చెపుతున్నారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

పరోపకారయ ఫలంతి వృక్షః పరోపకారయ వహంతి నద్యః |

పరోపకారయా దుహంతి గావః పరోపకారార్థమిదమ్ శరీరమ్ ||

చెట్లు ఇతరులకు సహాయం చేయడానికి ఫలాలను ఇస్తాయి. నదులు ఇతరులకు సహాయం చేయడానికి ప్రవహిస్తాయి. ఆవులు ఇతరులకు ఆహారం ఇవ్వడానికి పాలు ఇస్తాయి. అదే విధంగా, మానవ శరీరం కూడా ఇతరులకు సహాయం చేయడానికి ఉపయోగించబడాలి.

అజ్ఞాన మూల హరణం జన్మ కర్మ నివారణం

జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం గురుపాదోదకం పిబేత్

అజ్ఞానము యొక్క మూలమును నశింప జేయుటకు, జ్ఞాన వైరాగ్యములు సిద్ధిన్చుటకు, జన్మకర్మ నివారకములగు గురుపాదోదకమును పానము చేయవలయును.

## విషయ సూచిక


| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధ | 4 |
| భక్తుల అనుభవాలు | 10 |
| శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 14 |
| సార్ సత్సంగం | 24 |
| మహాత్ముల వాక్యాలు | 28 |
| ఈ చూడబడేదంతా కలిసి నేను | 29 |






సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

# సంపాదకీయం

ఓం సాయిరాం

## శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధ

శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ (1939-2017) జీవనం భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మరియు శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ గారి బోధలకు ఒక సజీవ సాక్ష్యం. **"పరోపకారార్థ మిదం శరీరం"** (ఈ శరీరం పరోపకారం కోసమే) అనే సూత్రాన్ని శ్రీ సార్ తన ప్రతి చర్య ద్వారా ఆచరించి “అన్ని జీవుల్లో వెంకయ్య ఉన్నాడని గుర్తించుకోయ్యా” అన్న స్వామి మాటకు ఆచరణాత్మక దర్పణంగా నిలిచారు. శ్రీ సార్ జీవితం, బోధలు మరియు భక్తుల అనుభవాల సారాంశం మన అవగాహన, ఆచరణకు మార్గ ప్రదీపికలు గా నిలుస్తాయి.

1. **బాల్యమందే ఉత్తమ సంస్కారము**

శ్రీ సుబ్బరామయ్య సార్ 1939లో నెల్లూరు జిల్లా చెముడుగుంటలో శ్రీ శేషయ్య మరియు శేషమ్మ దంపతులకు జన్మించారు. చిన్నప్పటి నుంచే శ్రీ సార్ లో దైవభక్తి, పరోపకార గుణం మెండుగా ఉండేవి.

* **మానవత్వం:** ఎనిమిది ఏళ్ళ వయసులోనే వంటి నిండా జిల తో భాద పడే వృద్ధురాలిని ఒక్కరే వాళ్ళ ఊరు అయిన చెముడుగుంట నుండి నెల్లూరుకు

వాళ్ళ అమ్మగారు ఇచ్చిన పావలా ఇచ్చి తీసుకు వెళ్లి నెల్లూరు గవర్నమెంట్ ఆసుపత్రిలో చూపించి నయం చేయించారు.

* **ధర్మాచరణ:** ఒక అల్లరి యువకుడు ఐస్ క్రీమ్ అమ్ముకునే చిన్న పిల్లాడిపై దౌర్జన్యం చేస్తుంటే, సార్ ఎంతో ధైర్యంతో అతడిని ఎదుర్కొని ధర్మాన్ని నిలబెట్టారు.

* **పట్టుదల:** తల్లి చదువు కోసం అనుమతించకపోతే, రెండు రోజుల పాటు పచ్చి మంచి నీళ్లు కూడా ముట్టకుండా నిరాహార దీక్ష చేసి తన పట్టుదలతో వాళ్ళ అమ్మను మెప్పించి పై చదువులు సాగించారు.

2. **ఉద్యోగం**

డిగ్రీలో వి.ఆర్.సి కాలేజీలో మూడవ ర్యాంకు సాధించిన సార్, సుమారు 25 ఏళ్ల పాటు టీచరుగా పనిచేశారు. శ్రీ సార్ బోధనా శైలి ఎంతో విలక్షణంగా ఉండేది.

* **బోధనా దక్షత:** సైన్స్ పాఠాలను ప్రయోగాత్మక పద్ధతుల్లో (ఉదాహరణకు శీర్షాసనం వేయించి ఆహారం ఎలా తన దేశ లో వెళ్లి జీర్ణమవుతుందో చూపడం) బోధించేవారు.

3. **గురువుల సాంగత్యం మరియు మార్పు**

శ్రీ భరద్వాజ మాస్టర్ గారి పరిచయం సార్ జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. మాస్టర్ గారి ప్రోత్సాహంతో సార్ శ్రీ వెంకయ్య స్వామిని ఆశ్రయించారు.

* **సమర్పణ:** మాస్టర్ గారి ఆదేశం మేరకు ఉదయం 6 నుండి 9 గంటల వరకు నిరంతర ధ్యానం చేసి, బాహ్య స్పృహ లేని అలౌకిక స్థితిని పొందారు.

* **గురుభక్తి:** స్వామి వారు **"కోనేరు దాటితే గాడిదతో సమానం"** అని ఆజ్ఞాపించగా, సార్ 28 ఏళ్ల పాటు గొలగమూడి దాటి వెళ్లలేదు.

4. **కఠోర నియమ పాలన మరియు సాధన**

సార్ జీవితం క్రమశిక్షణకు పరాకాష్ఠ. స్వామి ఆదేశాల మేరకు శ్రీ సార్ తన ఆహార, విహార నియమాలను కఠినంగా పాటించారు.

* **ఆహార నియమం:** సుమారు 30 ఏళ్ల పాటు నూనె, ఉప్పు, పులుపు, కారం లేని ఆహారాన్ని మాత్రమే తీసుకున్నారు.

* **పూజలో నిష్ఠ:** 1982 నుండి ప్రతిరోజూ తెల్లవారుజామున 2 గంటలకే నిద్రలేచి స్వామి సమాధి మందిరంలో పూజ చేసేవారు. పూజ చేసే సమయంలో శ్రీ సార్ తన్మయత్వంతో చేసేవారు.

* **నిర్భయత్వం:** గొలగమూడిలో కొందరు తనను చంపేస్తామని బెదిరించినప్పుడు, పారిపోదామనుకుని స్వామి సమాధి మందిర దర్శనం

చేసుకుంటూ **"మృత్యువు ఎక్కడైనా వస్తుంది కదా ఏది ఏమైనా స్వామి దగ్గరే ఉందాము"** అనుకుని ఇంటికి వెళ్లి హాయిగా నిద్రపోయారు.

5. **అద్భుత అనుభవాలు**

సార్‌లోని దైవత్వాన్ని చాటిచెప్పే ఎన్నో అనుభవాలను ఎందరో భక్తులు పొందారు:

* **సర్వజ్ఞత్వం:** విజయవాడ నుండి వస్తున్న ప్రసాద్ అతిగా తిన్నానని మనసులో అనుకోగా, మరుసటి రోజు సత్సంగంలో సార్ సరిగ్గా అదే విషయం గురించి ప్రసంగించి అతని ప్రవర్తనను సరిదిద్దారు.

* **శరణాగతి:** తన కుమారుడు శేషయ్య నెల్లూరులో తప్పిపోయినప్పుడు, సార్ ఏమాత్రం చలించకుండా స్వామిపై భారం వేసి బడికి వెళ్లారు. అద్భుత రీతిలో స్వామికృప వలన శేషయ్య క్షేమంగా తిరిగి వచ్చాడు.

* **చేయి విరిగిన సంఘటన:** మఠం పనిలో చేయి విరిగినప్పుడు, గొలగమూడి దాటి ఆసుపత్రికి వెళ్లేందుకు నిరాకరించారు. **"స్వామే విరగ్గొట్టారు, ఆయనే అవసరమైతే సరిచేస్తారు"** అని నియమపాలన మీరలేదు. తరువాత గొలగమూడిలోనే వైద్యంతో చేయి మామూలు స్థితికి వచ్చింది.

6. **నిష్కామ సేవ మరియు గ్రంథ రచన**

సార్ తన జీవితాన్ని విశ్వగురు సేవకు అంకితం చేశారు.

* **నిష్కామ కర్మ:** చదువుకుంటున్న ఎందరో విద్యార్థులను (నగేష్, శివరత్నం మొ||) సొంత ఖర్చులతో చదివించి, వారికి క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేశారు.


* **నిర్మాణ పనులు:** శ్రీ సాయి మాస్టర్ నిలయం, అనాథాశ్రమం, ధ్యాన మందిరాల నిర్మాణంలో సార్ స్వయంగా శారీరక శ్రమ చేసేవారు. ఎండలను లెక్క చేయకుండా ఉత్సాహంతో పని చేసేవారు. అది ఎందరికో స్ఫూర్తిని ఇచ్చి శ్రీ స్వామి సేవ కు ఉన్ముఖం చేసేది.

* **సాహిత్య సేవ:** స్వామి మరియు మాస్టర్ లీలల గురించి 40కి పైగా గ్రంథాలను రచించారు. **"అవధూత లీల"** గ్రంథం కోసం మూడు నెలల పాటు రోజుకు కేవలం 2 గంటలు మాత్రమే నిద్రపోయి పనిచేశారు. ఈ పుస్తకాలను లాభాపేక్ష లేకుండా భక్తులకు అందించారు.

7. **అల్లా మాలిక్ - సంపూర్ణ శరణాగతి**

సార్ తన జీవితంలో **"అల్లా మాలిక్"** (అంతా దైవ సంకల్పమే) అనే భావనలో జీవించారు. ధనేషణ, దారేషణ, పుత్రేషణలను శ్రీ సార్ పూర్తిగా జయించారు.

* తన ధ్యానానికి అడ్డంకిగా ఉన్నాయని బర్రెల పెంపకం, వడ్డీ వ్యాపారాలను వెంటనే వదులుకున్నారు.



* గొలగముడిలో రాత్రి నిద్ర నియమం నుండి మరో ఆలోచన ఉండకూడదని  కలిచేడులోని మిద్దె ఇల్లును తక్కువ ధరకు అమ్మివేశారు. ఆశ్రమం స్థలంలో కట్టుకున్న ఇల్లును ఆశ్రమానికి ఇచ్చేసి, మరలా నిర్మించు కొన్న నివాసంలో కూడా భక్తుల సౌకర్యం కోసం సగం ఇంటిని ఇచ్చి వేసారు.

* చివరి రోజుల్లో పక్షవాతం వస్తే, ఎవరిపైనా ఆధారపడకుండా ఉండటానికి గోడకు స్టీలు రైలింగ్ వేయించుకుని తనకు తానుగా కూర్చోవటం మొ|| చేసేవారు.

8. **మహాసమాధి**

శ్రీ సుబ్బరామయ్య సార్ **జూన్ 17, 2017 (జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి)** నాడు మహాసమాధి చెందారు. శ్రీ సార్ భౌతిక దేహాన్ని సాయి మాస్టర్ నిలయంలో సమాధి చేశారు. సమాధి చెందిన తర్వాత కూడా శ్రీ సార్ భక్తులకు కలలో కనిపిస్తూ, వారి లోపాలను సరిదిద్దుతూ మార్గదర్శనం చేస్తున్నారు.

శ్రీ సార్ జీవితం ఒక ఆచరణాత్మక బోధ. కేవలం ఉపన్యాసాలు ఇవ్వడం కాకుండా, కఠోర నియమ పాలన, గురు సేవ, నిష్కామ కర్మ మరియు శరణాగతి ద్వారా దైవత్వాన్ని ఎలా పొందాలో శ్రీ సార్ చేసి చూపించారు. **"మరుపు అంటేనే మరణం"** అని భావిస్తూ నిరంతరం గురు స్మరణలో జీవించమని శ్రీ సార్ మనకు సందేశం ఇచ్చారు.

# భక్తుల అనుభవాలు

ఓం సాయిరాం

**శ్రీ సుబ్బరామయ్య సార్ గురించి మహనీయులు చెప్పిన మాటలు:**

**శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి తీర్పు**

స్వామి సేవకుడు రోశిరెడ్డికి అత్యవసర విషయములలో ఏ వ్యక్తి ఎలాంటివాడు అనే విషయముగానీ, ఎచ్చట ఏమి జరుగుచున్నది గానీ శ్రీ వెంకయ్యస్వామి దృశ్య సంకేతములతో చూపేవారు. ఒకరోజు సుబ్బరామయ్య సార్ గురించి యోచిస్తుంటే సార్ తాళాల బుర్రలు రిపేరు చేస్తున్నట్లు చూపారు. దానికి శ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజ గారు ఇచ్చిన వ్యాఖ్య “అందరి లోపాలు సరిచేయగల సమర్థుడు” అంటే సార్ సర్వజ్ఞులు (లోపాలు తెలిసిన వారు), సర్వ సమర్థులు, సర్వవ్యపకులు (అందరి గురించి తెలిసినవారు) అయ్యి వుండాలి.

**శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ గారి తీర్పు**

మచ్చా రామకృష్ణ (కడప వాస్తవ్యులు) కి ఒకరోజు భరద్వాజ మాస్టారు గారు కలలో కనపడి “సుబ్బరామయ్య, నేను ఒకటే! నువ్వు సుబ్బరామయ్య చెప్పినట్లు చెయ్యి” అని చెప్పారు.

విద్యానగర్ వసంతమ్మ గారు 2008లో గొలగమూడిలో జరిగిన శ్రీ సాయి మాస్టారు సమ్మేళనం కి ఫిబ్రవరి 8 వ తేదీ వచ్చి సార్ ని దర్శించుకుంది. సార్ ఆ రోజు వుండి తర్వాత రోజు వాళ్ళ ఊరికి వెళ్ళమన్నారు. కానీ ఆమె ఆ రోజే వాళ్ళ ఊరు వెళ్ళిపోయింది. తర్వాత కొన్ని

రోజులకి శ్రీ భరద్వాజ మాస్టర్ ఆమెకి స్వప్నంలో కనపడి "సుబ్బరామయ్య ఉండమన్నా ఉండకుండా వచ్చేసావే? ఇద్దరు మహనీయులను (శ్రీ శ్రీ శ్రీ వెంకయ్యస్వామి, శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్) సేవించిన మహనీయుడు. అలాంటి ఆయన దొరుకుతాడా!" అని గద్దించారు.

బెంగుళూరు అనితగారికి ఒకరోజు ఉదయం 4 గం|| 30 ని|| కి మెలుకువ వచ్చినా పడుకునే ఉన్నారు. ఇంతలో ఆకాశవాణిలాగా మాష్టారి గారి కంఠం. "అమ్మా! అనితా! సుబ్బరామయ్య అంటే ఏమనుకున్నావు. ఇద్దరు సజీవ మహనీయులని సేవించిన మహనీయుడు" అని వినిపించింది. అప్పటి నుండి అనితగారికి సార్ మహనీయులన్న అభిప్రాయం ఏర్పడింది. కొన్ని రోజులకి గొలగమూడి వెళ్లి సార్ కి చెపితే సార్ నవ్వి "ఆయన మహానుభావుడు. ఆయనేదో చెపుతుంటారు" అని అన్నారు.

నీలకంఠరావుపేట శ్రీ దర్గాస్వామివారు వివిధ సందర్భాలలో శ్రీ సార్ గురించి చేసిన ప్రామాణికాలు

- జిహ్వను జయించాడు
- సార్ ని చూపెడుతూ "పరోపకారార్థ మిదం శరీరమ్"
- వెంకయ్యస్వామికి దత్తుడు, మాకూ దత్తుడే
- వెంకయ్యస్వామి తెచ్చుకున్నాడు నిన్ను. నీ చేత తప్పు చేయించడు

- వెంకయ్యస్వామిలో సుబ్బరామయ్య వున్నాడు, సుబ్బరామయ్యలో వెంకయ్యస్వామి స్వామి వున్నాడు

శ్రీ సుధీంద్రబాబు గారు సార్ కి ఇచ్చిన సందేశం

Dont care for the world, go ahead as your will says

(ఈ ప్రపంచం గురించి పట్టించుకోకు, నీ ఇచ్ఛ ప్రకారం నడుచుకో!)

అరటిపండు ఇస్తే మంచివాడంటారు. ఇవ్వకుంటే పిసినారి అంటారు. వీళ్ళనేంటి లెక్క చేసేది అని చెప్పారు

<u>కొంతమంది భక్తులకు పారాయణ ద్వారా, స్వప్న దర్శనం ద్వారా నిదర్శనాలు</u>

నగేష్ గుర్గావ్ లో ఉద్యోగం మానేద్దామనుకుని భగవంతుని నిర్ణయం కోసం గురుచరిత్ర పారాయణ చేస్తున్నప్పుడు సార్ ఫోన్ చేసి గుర్గావ్ లో ఉద్యోగం మానేసి హైదరాబాద్ వచ్చేయమని చెప్పారు.

2011లో నగేష్ కి స్వప్నంలో చాలా పెద్ద మబ్బు సుబ్బరామయ్య సార్ లాగా మారి వెంటనే సాయిబాబాగా మారిపోయింది. అలా చాలాసార్లు సార్ గా, సాయిబాబా గా మారిపోయింది.

బెంగుళూరు ప్రసాద్ విద్యానగర్ సాయిబాబా గుడిలో శ్రీ గురు చరిత్ర పారాయణ చేస్తూ అన్ని పాపాలు సద్గురుసేవ వలన నిర్మూలమవుతాయి కదా! సార్ ఏదన్నా పని చెప్తే చెయ్యాలి అని మనస్సులో అనుకుంటుండగా సార్ ఫోన్ చేసి కొన్ని పనులు చెప్పారు.

నగేష్ కి కలలో లక్ష్మీదేవి, సరస్వతిదేవితో పాటు మధ్యలో సార్ చాలా వేగంగా వస్తూ కనపడ్డారు. సార్ వినాయకుడని మురిసిపోయాడు నగేష్.

రవికి ఒకరోజు రాత్రి కలలో (10-అక్టోబరు-2005) సార్ కనపడి వెంటనే ఆ స్థానంలో సరస్వతిదేవిగా దర్శనము ఇచ్చారు. తర్వాత రోజు సరస్వతీ పూజ!


సాయి అనారోగ్యంగా ఉన్న ఆ సమయంలో ఒకసారి స్వామి వద్ద exam దగ్గర పడింది నీవే ఎలా స్థిమిత పరుస్తావో అని ప్రార్థించుకొని వచ్చిన వెంటనే చెక్క పని చేయిస్తున్న శ్రీ సార్ “Sit quite I will do the needful” అని మూడు సార్లు (జరిగే చెక్క పనిలో ఉన్నా, మాటలసందర్బం లేకున్నా) చెప్పి నా మనః పరిస్థితిని స్థిమిత పరిచారు. సార్ కు నా ఎగ్జామ్ విషయం కాని, గ్రేడ్ల విషయం కాని, మానసికపరిస్థితిని కాని వాచా నేను చెప్పింది లేదు. వెళ్ళేటప్పుడు బుద్ధి, మనస్సు కతీతమైన సత్సంగం, వారి సన్నిధి, కృపతో నా మనస్సు ఎంతో స్వస్థపరిచి “S” అని పంపించారు. ఎంతో కష్టమైన ఎగ్జామ్స్, top competition లో సైతం, జావ మాత్రమే త్రాగి ఉండే శారిరిక అస్వస్థతలో, చదువుకు సమయం వెచ్చించలేని స్థితిలో వున్నా వారనుగ్రహించిన మానసిక ప్రశాంతతో మన ఊహనందనంతగా top గ్రేడ్ (S) వచ్చింది. అలా సార్ స్వామి అభిన్నులు, సర్వజ్ఞులు సర్వ సమర్థులుగా అని వారి అద్భుత కృపా విశేషం తెలిపి ఆశ్చర్యపరచారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఓం గురుభ్యోనమః

# శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

OM

గొలగమూడి

01-09-05

పూజ్య గురుబంధువులైన లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామి వారి అండ ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పే. సు. వ్రాయడం. అమ్మ ఈ ప్రపంచమంతా బాగా కుళ్ళిపోయింది. శ్రీ స్వామి లాంటి, శ్రీ మాస్టర్ గారి లాంటి, శ్రీ సాయిసుని వంటి ఎందరు మహాత్ములు అవతరించినా వారిని తమ స్వార్థానికి వినియోగించుకుంటున్నదే కానీ తనలోని కుళ్ళు పోగొట్టుకునేందుకు ఉపయోగించుకోవడం లేదు. అయితే ఆ మహనీయుల మాటలు వారి ఆచరణ మనలాంటి వారికి కొండంత అండగా ఉండి, ధైర్యమునిచ్చి ముందుకు నడిపిస్తున్నాయి. వార్తాలాపంలో రాజుగారిని తన కుమార్తెతో కొండమీద ఆరు నెలలు కాపురం చేయమన్న విషయం ఎంత స్వచ్ఛమైనదో బాగా తెలుస్తుంది. సాయి మాష్టర్ నిలయంలో బావి త్రవ్వేందుకు దర్గాస్వామి వారు నాకు పదివేల రూపాయలు ఇచ్చారట. ఆ బావి త్రవ్వేటప్పటికి శ్రీ దర్గాస్వామి వారికి, నాకు పరిచయమే లేదు. మొన్న (బ్రహ్మం గారి మఠం వద్ద) బోర్ వేయిస్తుంటే డబ్బు వారే ఇచ్చి అందరికీ నీళ్లు ఇవ్వమని చెబితే నేను ఎవరికీ ఇవ్వడం లేదట. శ్రీ దుర్గా

స్వామి వారి నుండి నేను బోరు కొరకు కానీ, ఇతరత్రా దేనికైనా కానీ ఒక పైసా తీసుకోలేదు. ఇలాంటి వార్తలు ప్రచారం ద్వారా మన పాపకర్మను అందరికీ పంచుతున్నారు. మన కర్మ మనమే అనుభవించాలంటే సాధ్యం కాదు కదా! మీ విషయం కూడా అంతే! నలుగురు, నాలుగు మాటలని మీ కర్మ తీసుకుపోయి మోస్తారు. మనం సంతోషంగా నవ్వుకుంటూ ఉండాలి. దేవుడు ఎక్కడున్నాడు? అమ్మగారు మంచం ఎక్కి 23 సంవత్సరాలు అయితే కరుణించ లేదనే మహనీయులు ఉన్నారు. కానీ వారు ఒక్క క్షణమేనా ఏమరపాటునైనా సాయిని తన ఆరోగ్యం కొరకు ప్రార్థించారు కదా! ఇదంతా మనం వారిని చూసి నేర్చుకోవాల్సిన పాఠం. ఎవరేమన్నా, అనుకున్నా మనం మన మార్గం వదలకుండా నిష్టా, సబూరులను వారికి సమర్పించి వారిని మెప్పించాలి. నిష్టా, సబూరి సమర్పించేందుకు శ్రీ మాస్టర్ గారే ఆదర్శం. ఒక్కసేరు బియ్యం కి లేకున్నా భార్యాబిడ్డలకు అనారోగ్యమైన సాయిని వాటి కొరకు ప్రార్థించనేలేదు.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

OM

గొలగమూడి


09-10-05


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

పూజ్య గురు బంధువులైన లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పే. సు. వ్రాయడం. సాధన చేసుకోవడం పోయి సమస్యల వలయంలో చిక్కుకున్నారని వ్రాసిన లెటర్ చేరింది. సాధన అంటే ఏమిటో, సమస్యల వలయం అంటే ఏమిటో మీరే వ్రాస్తే బాగుండును. "భగవంతుడు మనల్ని ఏ పరిస్థితుల్లో ఉంచితే ఆ పరిస్థితులలో హాయిగా సంతోషంగా ఉండడమే సాధన" అని నాకు తెలిసింది ఇది కాదంటే మీరే దాన్ని వివరించండి. సమస్యలను తట్టుకోలేక సాధన వద్దు అనే స్థితికి వచ్చానని వ్రాశారు. సాధన అంటే భయం సమస్యల చింత, డిప్రెషన్ లోకి వెళ్లారని వ్రాశారు. శరణాగతి చేశారనుకుంటున్నారు కానీ హృదయంలో అది జరగలేదు. మానసికంగా జరిగిందేమో తెలియదు. హైదరాబాదుకు సాయి వైద్యం కోసం పోతే ఏమైంది? అలాంటి పరిస్థితులు కల్పించి దైవమే పంపాడు అని మనం ఎందుకు అనుకోకూడదు? అక్కడ ఋణానుబంధాలు, బాకీలు ఎవరు తీరుస్తారు? అందుకే స్వామి అక్కడికి పంపాడు. మనకై మనం పోలేము. మనకై మనం పోగలిగితే ఇక వారి సర్వ సమర్థత్వం ఏముంది? లక్ష మంది అడ్డుపడ్డ జరిగేది జరగక మానదు. జరగరాని దానిని లక్ష మంది ప్రయత్నించినా జరగదు. డిప్రెషన్ ఎందుకమ్మా? సాధన చేయించేవాడు వారే! సాధన చేసేవాడు ఆయనే! నిశ్చింతగా పరిస్థితులకు తలవగ్గి, వారి ఆజ్ఞలను హృదయపూర్వకంగా సంతోషంగా ఆచరించడం ఒక్కటే మార్గము. ఆచరించుకుంటే ఆచరించే

ప్రయత్నం చేయడం, హృదయపూర్వక ప్రయత్నం చేయడం, హృదయపూర్వక ప్రార్థన చేయడం. అప్పటికి వారి ఆజ్ఞలను పాటించలేకుంటే టెన్షన్ లేకుండా, డిప్రెషన్ లేకుండా ప్రారబ్ధం అనే ప్రవాహం మన పైన పోతుంటే సంతోషంగా చూచుచుండడమే సాధన. ఇంద్రియాలు జయించడం అంటే నిరాహారై పొమ్మని అర్థమా? తినే పదార్థాలపై ఆశ మానమని అర్థం. మనకు నిషిద్ధమైన పదార్థమే లభించింది. ప్రాణం పోగొట్టుకోవడం కంటే దానిని రుచి చెడిపేసి ప్రాణం నిలిపేందుకు తినడం. శ్రీ స్వామి మిరపపొడి కలిపి లడ్డు తిన్నట్లు.

శ్రీ స్వామివారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

OM

గొలగమూడి

18-07-05

చిరంజీవి సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పే. సు. వ్రాయడం. సాయి ఆంజనేయ స్వామి లంకలో సీతను చూచి వచ్చి, రామ రావణ యుద్ధంలో సంజీవిని పర్వతం మూడుసార్లు పెకిలించి తెచ్చి తిరిగి యధా స్థానంలో చేర్చాడు. తిరిగి రామ పట్టాభిషేకం అయ్యాక నీవింత

సహకారం అందించావు, నీకేమి కావాలో కోరుకోమంటే శ్రీ ఆంజనేయస్వామి మోక్షము అడగరు. **నిరంతరం మీ సేవే ప్రసారించండి** అన్నారు. ఆయనే మనకు ఆదర్శప్రాయం కావాలి. వారి సేవ అంటే వారి కాళ్లు పట్టడం అని అర్థం కాదు. **ఆ విశ్వవిభుడు మనకు ఇచ్చిన పని క్షుణ్ణంగా చేయడమే ఆయన సేవ చేయడం.** శ్రీ ఆంజనేయ స్వామి కోరకపోయినా వారికి ఆధ్యాత్మిక బోధ చేశారు కనుక మనం ఏదీ కోరకుండా మన కప్పగించిన పని చేయడమే మన ధ్యేయం కావాలి.

శ్రీ ఏకనాథ స్వామికి, శ్రీ తుకారాం మహరాజ్ కు గొప్ప బేధం ఇదే! శ్రీ ఏకనాథ స్వామి భగవదాదేశంపై సంస్కృత భాగవతాన్ని మరాఠీ లోకి అనువదించారు. అలా అనువదించడం గిట్టని వారు న్యాయాధిపతికి ఫిర్యాదు చేస్తే వారు మరాఠీ ప్రతిని గంగలో పారవేయమంటారు. అక్కడ వ్రాయమన్నది పరమాత్మే, ఇక్కడ గంగలో పారవేమన్నది పరమాత్మే! అని గంగలో పారేస్తే అందరి ముందు నదీమ తల్లి ఆ ప్రతిని తెచ్చి శ్రీ ఏకనాధుల వారికి ఇచ్చి నమస్కరిస్తుంది. మరి తుకారాం గారికి కూడా ఇదే పరిస్థితి వస్తుంది. రాజు ఆజ్ఞాపిస్తాడు ఏమని? మీ ప్రతులు గంగలో పారవేయమని, అవి నిజంగా నీవే వ్రాసి ఉంటే తిరిగి గంగనుండి బయటకి రావాలని అంటారు. తుకారాం గంగలో వదిలిన ప్రతులు కొట్టుకుపోయాయి. ఏకనాదుని వలే నిర్వికారంగా ఉండలేక వారం రోజులు నది ఒడ్డున రాత్రింబవళ్లు నిలిచి అన్నాహారాలు మాని స్ట్రైక్, హంగర్ స్ట్రైక్ చేస్తారు.

అప్పుడు ఆ ప్రతులు బయటికి వస్తాయి. చివరకు తుకారం గారు శరీరంతో కైలాసం వెళ్లాడట. అంటే సాయి చెప్పినట్లు అది ఆశాశ్వతమే! తిరిగి భూలోకానికి రావాల్సిందే! ఏకనాధుల వారు చైతన్యంతో తాదాత్మ్యము చెందుతారు. కనుక **ఏమీ కోరని భక్తే నిజమేనా భక్తి**!

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ************

OM

గొలగమూడి

11-08-06

Dear Sai!

నాకు చాలా తీరికలేని సమయం అయింది. ఆరాధన వస్తోంది. రెండోది వచ్చే లెటర్స్ కు మనకు తోచింది వ్రాసి వారిని ఓదార్చే ప్రయత్నం చేయాలి. ఓదార్చే వాడు భగవంతుడే అయినా మనము ఒక ఉపకరణంగా నైనా మన వంతు పని చేయాలి కదా! ఈ లోగా పుస్తక ప్రింటింగు, మధ్యలో ఫోన్స్. నీతో ఎక్కువ సేపు మాట్లాడలేదని బాధపడుతూ వ్రాసిన లెటర్ చేరింది. నాకు టైం చాలాకనే గాని, లేకుంటే నీతో అమ్మతో మాట్లాడటం కంటే నాకు వేరే సంతోషకరమైన పని మరి ఒకటి లేదు! మీ లాగ టకీమని బుక్స్ లో చెప్పగలిగే నిఘంటులాంటివారు, మీ తమ్ముడు శివ, కొద్దిగా ప్రసాదు. తప్ప

తక్కిన వారు అలా చెప్పలేరు. కనుక మీతో మాట్లాడడం నాకు సంతోషమే! కానీ తీరిక లేక ఎక్కువసేపు మాట్లాడలేకున్నాను. ఎప్పుడూ అలా నేను ఎక్కువ సేపు మాట్లాడలేదు కనుక నీవు ఏదో తప్పు చేసి ఉంటావు అని అనుకోవద్దు. ఆ కారణంగా తిరిగి టెన్షన్ తెచ్చుకోవద్దు. Be Free and Happy! ఏ వ్యక్తిని కష్టపెట్టాలని భగవంతునికి ఉండదు. ఆ కరుణామయుడు సాధ్యమైనంత వరకు మనకు సుఖసంతోషాలు ఆనందం ఇవ్వాలనే ఉంటారు. కానీ మనం మన అజ్ఞానం వలన మన ఆనందాన్ని మనమే దుఃఖంగా మార్చుకుంటాము. దానికి కారణం ఇష్టం, నేను ఎక్కువ సేపు మాట్లాడితే నీకు ఇష్టం. మాట్లాడకుంటే అయిష్టం. ఈ ద్వంద్వాల నుండి నీవు బయటపడేటట్లు చేయాలనే భగవంతునికి ఇష్టము. మరి నీ కృషి కూడా ఉండాలి. ఒక్క అడుగు వేసే ప్రయత్నం!

మరొక లెటర్ వ్రాయిస్తాడేమో చూస్తాం. ఇది ఆరాధన కరపత్రము. శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

OM

గొలగమూడి

07-09-05

పూజ గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ పె. సు. వ్రాయడం. దిక్కులేని వారికి దేవుడే దిక్కు - తప్పు. ఏదిక్కు లేని వారికి దేవుడే దిక్కు అనేది నూటికి నూరుపాళ్లు కరెక్ట్.

డియర్ సాయి, నిన్న పరీక్ష ఎలా వ్రాశావు? **నీవు అనవసరంగా టెన్షన్ పడుతున్నావే కానీ నిశ్చింతగా ఉంటే ఎంత మేలో గ్రహించలేదు.** ముఖ్యంగా పరీక్షలలో ఎలాంటి చీకు చింతా లేకుండా ఉండు. **అంతా స్వామివారే చూస్తారు.** తులసమ్మ కుమారుడు ఆదినారాయణ రెడ్డి గారు చెప్పేవారు. అందరూ ఆయనను కమిటీ ఎలక్షన్లలో ప్రచారం చేసుకోమంటే, నేను చేయనే చేయను. స్వామికి ఇష్టమైతే ఎన్నుకుంటారు. లేకుంటే లేదు. వాళ్ళు పులి మీద ముద్రవేశామనుకుంటారు. కానీ ఒంటిమీద ముద్ర పడి ఉంటుంది, అనేవారు. అది అక్షరాలా నిజం దానికి ఉదాహరణ నా హెడ్మాస్టర్ పరీక్షయే. మరలా పరీక్ష ఎప్పుడు? నీవు బాగా చదువు. మన ప్రయత్నంలో లోపం ఉండరాదు.

అమ్మా! కుచేలుడు, నరసిమెహతా, ఏకనాథ స్వామి, తుకారాం గారు ఎన్ని కష్టాలు పడ్డారో వివరించతరమా? శ్రీ మాస్టర్ గారు, శ్రీ స్వామి వారు, శ్రీ సాయి ఎన్ని ఇబ్బందులు పడ్డారో వివరంగా ఆలోచించండి. IAS పాసై గౌరవంగా బ్రతికిన మాస్టారు గారికి ఒక కిలో బియ్యం లేక అవి విక్రం తెస్తేనే

వండుకునే పరిస్థితి అయింది. అసలు తనకు దిక్కులేరని ఏనాడు కలలో కూడా అనుకోలేదు. మూడు నెలల తర్వాత కనకవర్షం కురిసింది. కానీ వారు మాత్రం ఏ మార్పు లేకుండా జీవించారు. “మన ఏవ మహారిపు:” అన్నారు. కాబట్టి మనస్సును గట్టిగా పరిశుద్ధం చేసుకోమంటున్నారు. మన గురుదేవులు మన పాట్లు అన్నీ చూస్తున్నారు. “అది ఆ సర్వజ్ఞ మూర్తి లీలా విశేషము!” అనే ఏమారక ఎరుక ఉంచుకోండి. ఆ ఒక్క యోచన, భావన మనలను తప్పక రక్షించి, చివరి కంటూ గమ్యం చేరుస్తుంది. మీకు నేను పంపుతాను అన్న పుస్తకాలు రేపు పంపుతాను. 07-09-2005 వినాయక చవితి పోస్ట్ ఆఫీస్ సెలవు అయితే 08-09-2005న ముద్ర పడుతుంది.

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

************* సద్గురు దేవా శరణం శరణం ***********

OM

గొలగమూడి

27-08-2005

పూజ గురుబంధువులైన లక్ష్మక్క గారికి, చిరంజీవి సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం. శ్రీ

స్వామివారి అడుగుజాడలలో గాని, శ్రీ మాస్టారు అడుగుజాడల్లో గాని, శ్రీ సాయిశుని మార్గంలో మనం సంపూర్ణంగా నడవలేకపోయినా పరవాలేదు. నడిచేందుకు తీవ్ర ప్రయత్నం అయినా చేయాలి. తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే అది ఆ మహనీయులు అంగీకరించరు. వారేమీ మనలను మితిమీరిన శారీరక కష్టం చేయమనడం లేదు. మనసంతా వారి కర్పించ మనటము లేదు. ప్రతినిత్యం కొంత కాలం వదలకుండా నామం చేయమనుచున్నారు. అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు. ఈ విషయంలో రెండు సంవత్సరాల క్రిందటి నా భావనకు నేడు నా భావనకు చాలా భేదం ఉంది. నేను శారీరకబలంలో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది. మంచినీళ్లు త్రాగుతుంటే "పంచభూతాత్మ స్వరూపాయ నమః" అనే మాట రోజులో ఎన్ని మార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో కదా! మందిరం వాళ్లు "పూజ చేయవద్దు" అంటే ఇంతకుముందు వాదనకు దిగేవాణ్ణి. కానీ నేడు అంతయు మన మేలునకే! శ్రీ స్వామి సర్వసమర్థులు, గనుక ఇది నా మంచికే! అనే భావన చెదరకుండా ఉంది. ఇది నాకే విచిత్రంగా ఉంది. ఇది ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడతానని సాయికి వారి గురువు చెప్పినా, సాయికి కష్టాలు తప్పయా? కుస్తీలో ఓడిపోయి ఊరు వెలుపలే ఉన్నాడు. అందరూ తెచ్చుకునే నీటి తోట్టిలో తన

డబ్బాను ముంచనివ్వలేదు. అంతటి మహనీయుని చంపాలని కర్ర ఎత్తాడు. వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో! మాష్టారి కి ఆ పూటకు బియ్యం లేవు. ఇంటి బాడుగ కట్టగలడా? భార్య వైద్యానికి ఎట్లా? వచ్చే అతిధులను ఏమి చేయాలి? కులబ్రష్టుడని వెలివేయడం! తన సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం! వారికే తప్పనివి మనకు తప్పవు కదా? అంతయు మనమంచికే!

మీ

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********


## సార్ సత్సంగం

**మానవులందరికీ తృప్తి శాంతి ఆనందము, తృప్తి శాంతి ఆనందము కావాల! ఏమి చేస్తే వస్తుందయ్యా?** ఊరికినే అదేమీ బజార్లో అంగడి లో దొరకేది కాదు! పది రూపాయలు పారేస్తే అరకిలో వంకాయలు తెచ్చుకున్నట్లు కాదు! ఆయన **(గురువుగారు) చెప్పిన మాట వింటే...!, ఊరికినే ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తే లాభంలే! వినటము అంటే అక్కడ ఆచరిస్తే అని కూడా అర్థం**.

**ఇది ఆచరించలేకపోతున్నాము ఎట్లా ఆచరించేది?** ఆయన కొండ కోనకు అడవి బాట అనే చాప్టర్ లో (పాకలపాటి గురువు చరిత్ర) ఇలా చెపుతారు: నేను చెబుతున్నా నువ్వు వినేది ఎప్పుడో! ఆయనేమో చెప్తూనే

ఉన్నాడంట. నువ్వు వినేది ఎప్పుడో? నువ్వు వినేది ఎప్పుడో నాయనా, వింటావో, వినకుండా పోతావో, మా ముఖాన ఊసి! అంటాడు. అవన్నీ ఉన్నాయి స్వామి. ఎప్పుడో అంటే వింటావని నమ్మకము ఏముంది? నేను చెప్తూనే ఉన్నా, నువ్వు వినేది ఎప్పుడు? ? ఇప్పుడు అందరూ అదే, ఎక్కువమంది. ఎవరినైనా కదిలించు, చివటం అమ్మ చరిత్ర చదివినాను, పది మాట్లు చదివినాను సార్! ఏమి చెప్పింది అమ్మ? ఒక్కటైనా రావచ్చు కదయ్యా! అట్లనే ప్రతి మహనీయుడు చరిత్రలో కూడా, ఒక్కటి కూడా రాదు బయటకి. టపీమని క్వశ్చన్ వేస్తే ఎట్లా సార్? కొంచెం నిదానంగా ప్రిపరేషన్ హాలిడేస్ ఇస్తే, వస్తాయి అన్నమాట, బయటికి. నేను చెప్పేది అట్లా కాదు. **మీరు ఏ చరిత్ర అయినా చదవండి, ఒక రీడింగ్ చేసిన తర్వాత, ఐదు ఇంపార్టెంట్ పాయింట్లు వ్రాసుకోండి. లేకపోతే ఆ పేజీల్లో అండర్లైన్ చేసుకొని, పేజీ నెంబర్లు ముందర రాసుకోండి. ఫలానా పేజీలో ఉందది మనం గుర్తుంచుకోవాల్సింది. వీలున్నప్పుడు మళ్ళా అవన్నీ ఎత్తి ఒకచోట వ్రాసుకోండి. ఇట్లా కొన్ని మార్లు, ఆవర్తాలు జరిగినప్పుడు, అసలు ఏమి చెప్తున్నాడు అనేది మనకి బాగా అర్థమవుతుంది. అసలు బాగా మనసుకు ఎక్కద్ది. అట్లకాకుండా ఊరికనే ఈ కోస నుండి ఆ కోసకు చదివి పడేస్తుంటే పుస్తకము, ఏ తీరికి రాదు.** ముందర అండర్లైన్ చేయాలా, తర్వాత ఎత్తి పుస్తకంలో రాయాలా అది! ఇంకా నీకు తోచిన కామెంట్స్ రాసుకో! **అట్లా చేస్తూ ఉంటే ఎప్పటికైనా కానీ, కొంచెం కాకపోయినా కొంచెం అయినా నిలుస్తుంది.** నాకు అసలు నిలవకుండా ఉన్నది, చాలా రోజులు నాకు ఏది నిలవల. ఎందుకో స్ట్రైక్ అయింది నాకు. అవధూతలీల చదువుతూ ఉంటేనే ఇన్ని ఉన్నాయే, ఇన్ని ఒక దగ్గరకి తెచ్చుకుంటే బాగోలేదా అని, అదే పనిగా,

ఒకతూరి చేస్తే తప్పిపోయినాయి. ఆ తప్పిపోయిన వన్నీ మరలా మరలా మూడుసార్లు, నాలుగు సార్లు చేస్తే, ఇప్పటికి కూడా ఉన్నాయి. ఇంకా ఎక్కడున్నాయో! తప్పించుకుంటాయి, నా నోటీసుకి అందకుండా! అలానే ప్రతి పుస్తకం చదివినాను అంటే దాంట్లో పేజి నెంబర్లు వేసుకుంటాను ముందుగానే, తర్వాత ఎత్తి రాసుకోవచ్చులే అని చెప్పి! **కొన్ని హృదయానికి అట్లానే హత్తుకుంటాయి. చదివేటప్పుడే హత్తుకుంటాయి.** ఇంక ఎన్నిమార్లైనా కానీ పేజీ నెంబర్లు చెప్పలేకపోవచ్చు గాని, ఇది ఫలానా మహనీయులు చెప్పింది అని. **అట్లా ఆయన చెప్పింది, మనం అసలు నోట్ చేసుకుంటే ముందు, తరవాత ఆచరణ** దాని దుంప తెగింది. **ఇది చేయాలంట అసలు అయ్యా! అసలు ఇది చేయవాలంట! అని ముందర నువ్వు గుర్తిస్తే, చెయ్యటం తర్వాత అంశం అంట.** ఏమి చేయాలో తెలుసుకోవాలి ముందు. **ఏమి చేయాలో తెలుసుకోకుంటే, ఎన్ని రోజులు గురు సేవ చేసినా ఉత్తరం పోతూ, పడమర పోతున్నాం అని అబద్ధం చెబుతాం మనం.**



**వెంకయ్య స్వామికి అబద్ధం చెప్తుంటే! ఏంటి స్వామి! అట్నే చూస్తున్నావు.** మేమంతా అబద్ధం చెప్పిన వాళ్ళమే! నేను ఒక తూరి చెప్పినాను వెంకయ్య స్వామికి అబద్ధం. ఏది చెప్పు? వెనక్కి పోయి పడుకున్నా! వెంకయ్యస్వామి - ఇప్పుడే పోవాలి నువ్వు ఇంటికి అంటే, బుద్ధితో పోకూడదు? ముందు పడుకుంటే ఆయన ఏదైనా అడగతాడని, వెనక్కి పోయి పడుకున్నా! ఇప్పుడున్నంత తెలివి, అప్పుడు ఉండి ఉంటే, ఈ రోగం లేకుండా పోను! నెలకి 150 రూపాయలు - 170 రూపాయలు లేకుండా పోనయ్యా, నా కాసానివారిణికి!

VG : కాసానివారిణి రోజూ వేసుకోవాల సార్ ?

సార్ : రోజూ ప్రతిరోజూ ఒక మూత తాగి పడుకోకబోతే వేకువజామునైనా లేపద్ది మళ్ళా!

VG : మధ్యలో ఆపేసి ట్రై చెయ్యలేదా సార్?

సార్ : ట్రై చేసిన రోజే వేకువ జామున లేపు తుళ్ళా మళ్ళీ! మరిచిపోయి కూడా పడుకుంటాను ఒక్కొక్క రోజు! నేను కావాలని తాగకుండా ఉండను. మరిచిపోయి పడుకుంటా, వేకువ జామున లేపద్ది! అయ్యో రామ.. మర్చిపోయానే అని మళ్ళా అప్పుడు ఒక మూత తాగాలి.

VG : దాని వల్ల అంత ఎఫెక్ట్ ఉంటుందా సార్?

సార్ : ఆ! మనం ఆ రోజు చేసుళ్ళా పాపము! ఆయన వెనక్కి పోయి

పడుకున్నా! ఆయన పాపము ఇంకా కడుగుతున్నాడు. కడిగితే కడుగు స్వామి మంచిదేలే! ఏమీ నాకేమీ ఇబ్బందులు లేవు. డబ్బులిస్తున్నావు. మందు నేను తెచ్చుకుంటున్నాను. ఒక మూత తాగేస్తాను. దాని వల్ల ఇబ్బందులు ఏమీ రావటల్లా! ఎప్పుడైనా చెయ్యరాని పనులు చేస్తే, ఒక అరటిపండుకి, రెండు అరటి పండ్లు తినటం, ఒక ముద్దకు రెండు ముద్దలు లేపటం, ఇలాంటివి చేస్తే, రెండుమూతలు తాగాల్సి వస్తుంది. రెండు మూతలు తాగితే, అప్పుడే కండ్లు డిమ్ అయిపోతాయి. పుస్తకం ఇక చదవలేను. ఈ రోజు కూడా కళ్లద్దాలు ఏమో, జేబులో ఉన్నాయి, కానీ సత్సంగం లో కళ్లద్దాలు లేకుండానే చదివేశా! అది ఒక థియరీ! నాలుగు రోజులు వరుస పెట్టి రెండుమూతలు తాగాను అనుకో, మళ్లా కళ్లద్దాలు వెతుక్కోవాలి! అరెరేరే! ప్రసాదు, ఇంటికి పోయి కళ్లద్దాలు తెస్తావా? కనుక ఆయన చెప్పింది, చేయకపోవడం ఒకటి. ముందు చెప్పింది, అసలు ఆయన ఏం చేయమన్నాడు, ఆయన! ఏం చెయ్యమన్నాడో చెప్తే కదా! అసలు నేను చెప్పింది అంతా, మీరు చేసేది ఎప్పుడో! కొండకోనకు అడవి బాటలో నేను చెప్పినా, మీరు వినరు, వినేది ఎప్పుడో, అని క్వశ్చన్ మార్కు పెడతాడు ఆయన! **- సశేషం**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# మహాత్ముల వాక్యాలు

మానసికాభివృద్ధికి లక్ష్యం ఎంతో అవసరం
: శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్

## "నీవు - చూసేదంతా కలిపి నేను" - షిర్డీ సాయిబాబా

## ఈ చూడబడేదంతా కలసి నేను

షిర్డీ సాయిబాబా సూక్తి: **మనుష్యులు వారంతా ఒకరినుంచి ఇంకొకరు వేరనుకొంటారు. కాని అదే పొరపాటు నేను నీలో వున్నాను. నీవు నాలో వున్నావు. ఇలా భావన చేస్తుండు. అదే అనుభవమౌతుంది.**


ఈ సూక్తిలో చెప్పినట్లు సాధన చేయటానికి మాస్టర్ గారు "మతం ఎందుకు?" గ్రంధములో చెప్పినది ఉన్మఖం చేస్తుంది.

పేజీ 26:

ప్రతివాడూ "నేను" "నేను" అని అంటాడు. ఈ "నేను" అంటే ఏది? మామూలుగా ప్రతివాడూ నా శరీరమే "నేను" అనుకుంటాడు. కాని కొంచెం పరిశీలిస్తే ఈదృష్టి యొక్క అసంపూర్ణత గోచరిస్తుంది. ప్రతివాడూ తన అవయవాలు, శరీరం, మనసులను గురించికూడా అవి తనవి అంటాడు. అంటే అవీ తానుకాదని అర్ధమౌతుంది. ఐతే అవయవాలూ, శరీరం, మనసూ, శ్వాసా మొదలగునవన్నీ కలసే "నేను" ఔతుందేమో? కాదు,








బాల్యంలోని యీ సమగ్రరూపము, యవ్వనంలోనిదా లేక వార్ధక్యంలోనిదా? కనుక వీటి సముదాయంగూడ తానుగాదు.

ఏదైనా ఒక వస్తువు తానేనో కాదోననీ తేల్చాలంటే అదిలేకున్నా తానున్నదో లేదో చూచుకోవాలి. గాఢనిద్రలో తాను శరీరం కాకుండా ఉన్నాడు. తన శరీరమూ, ప్రపంచమూ అన్నవీ మెళుకువలో మాత్రమే అనుభవమౌతాయి. మనసు లయిస్తే అవి తనకు లేవు. ఒక విధంగా చెప్పాలంటే తన దేహమూ, ప్రపంచమూ అన్నవి మనస్సుయొక్క ఒక కక్ష్యకు చెందినవే. అందుకే "ఉన్నది లుబది"లో రమణభగవాన్ ప్రశ్నిస్తారు. శరీరం లేకుండానే ప్రపంచాన్ని చూచిన వాడెవడైనా ఉన్నాడా? అని,

గాఢ నిద్రలో మన శరీరం యొక్క ఉనికిని అనుభవించకనే మన మున్నాంగదా! కాబట్టి నేను అన్నది దేహంకాదు. అట్లానే నిద్రలో మనసు అనబడే భావ పరంపరలు లేకనే తానున్నాడు. కనుక మనస్సు తానుకాదు, ఇంకొంచం దూరం చూస్తే గాఢ నిద్రలో నేను అన్న ఎఱుక కూడా నిద్రలో లయిస్తుంది. ఐనా మనమున్నాం. అందుకే మనం "నేను" అన్న భావంకూడా కాదు.


గాఢనిద్రలో మనస్సు, శరీరం, ఇంద్రియాలు లేని స్థితిని అనుభవించే చైతన్యమే అసలైన నేను. దాన్ని అనుభవపూర్వకంగా గుర్తించినపుడు కలిగేది శాశ్వతానందం. దీనినే రమణమహర్షి "నేనెవరు?" అని విచారించడంగా చెప్పారు. మన అసలైన ఆనందస్థితిని తెలుసుకోవడమే ఆత్మ జ్ఞానమని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వేధాంత గ్రంధాలలో చెప్పబడి వుంది. ఈ సత్యాన్ని పరిశోధించి తెలిసికోనంత సేపూ దేహమే మనమని పొరబడక తప్పదు. ఆ పొరబాటునాధారం చేసికొని అశాంతి కలగక మానదు. ఈ దురభిప్రాయమే మనిషికి అలవాటై, ఆ అలవాటే మనిషిని అజ్ఞానంతో బంధిస్తుంది. తిరిగి తిరిగి మనయొక్క నిజతత్వాన్ని వాస్తవంగా అవగాహన చేసికొనడంద్వారా ఈ బంధాన్నుంచి క్రమంగా విముక్తి పొందవచ్చు.

"ఏది నిజం?" లో ఉన్నది అంతా చైతన్యమయమని గమనించాం. అదే మనలోనూ "నేను ఉన్నానూ" లేక “నేను” అన్న రూపంలో నిత్యం అనుభవ మౌతూంటూంది. దాన్నే పరిపూర్ణంగా మనం అనుభవిస్తూంటమే - అంటే మనం ఉన్నట్లు మనకనుభవమవటాన్ని నిరంతరం గుర్తిస్తూండటమే స్వరూప ధ్యానమూ లేక బ్రహ్మనిష్ఠ అని చెప్పబడింది. అట్లా గమనిస్తూంటే కలిగే శాంతిని, తద్వారా అలా గమనిస్తుండాలనే కోరికనే కటాక్షము లేక కృప అని సర్వశాస్త్రాలూ చెబుతాయి.

ఓం నారాయణ ఆదినారాయణ 🙏



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**